# పౌర సమాజ ఆరోగ్య ప్రదాతలు క్రీడలు

## (06 ఏప్రిల్ "అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం" సందర్భంగా)

క్రీడలు శారీరక పటుత్వం కూర్చే క్రియలు. ఆటలు మానసిక ఉల్లాస లోగిళ్లు. క్రీడలు గెలుపోటములను పరిచయం చేసే క్రియలు. క్రీడా స్ఫూర్తిని నిలపగలిగే క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో శిశు దశ నుంచే ప్రారంభం అవుతాయి. నేడు క్రీడారంగం ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ సమన్వయ సహకార అవగాహనకు నెలవులుగా విశేష కృషి చేస్తున్నాయి. క్రీడల్లో కుల మత వర్ణ వర్గ జాతి విభేదాలకు తావు ఉండదు. క్రీడామైదానాలు సమైక్యతకు ఊతం ఇస్తున్నాయి. క్రీడలతో సరిహద్దులు చెరపబడుతున్నాయి. క్రీడలు మానవజాతికి వినోద కేంద్రాలుగా సేవలు చేస్తున్నాయి. దేశాల మధ్య వారసులుగా క్రీడలు ఉపకరిస్తున్నాయి. సహనం, పట్టుదల, నైపుణ్యం, దేహదారుఢ్యం, గౌరవం, కీర్తి ప్రతిష్టలు, శారీరక సమన్వయం, అభివృద్ధి, శాంతి, ఆశావహ దృక్పథం, క్రీడా స్ఫూర్తి నింపడం, శారీరక మానసిక ఆరోగ్యం లాంటి అనేక అంశాల్లో దోహదపడుతున్న క్రీడలు అన్ని వర్గాల ప్రజలకు సమాన అవకాశాలను కల్పిస్తూనే ఉన్నాయి.

అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం-2025:

క్రీడల్లో అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు కూడా సమాన అవకాశాలు కల్పించడంతో పాటు దేశాభివృద్ధికి, విశ్వ శాంతికి ఊతం ఇవ్వడానికి ఐరాస చొరవతో 2014 నుంచి ప్రతి ఏట 06 ఏప్రిల్ "అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం" పాటించడం ఆనవాయితీగా మారింది. ఆరోగ్యకర పౌర సమాజ స్థాపన సుసాధ్యం కావడంతో దేశాభివృద్ధికి మానవ శక్తియుక్తులు సదా ఉపయోగపడుతూనే ఉన్నాయి.

అభివృద్ధి, శాంతి స్థాపన కోరుతూ క్రీడలను ప్రోత్సహించడం, క్రీడాకారులను గుర్తించడం, లింగ సమానత్వం సాధించడం, అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, క్రీడల విలక్షణ అనువర్తనాలను అవగాహన పరచడానికి పాటిస్తున్న అభివృద్ధి, శాంతి స్థాపనకు క్రీడల అంతర్జాతీయ దినం-2025 ఇతివృత్తంగా "క్రీడా మైదానాలను సమతలం చేయడం : సామాజిక సమ్మిళిత క్రీడలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తూ ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు దోహదపడుతున్నాయి.

అత్యంత చవకైన క్రీడల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ఆకర్షణీయ ఆదాయ జీవితాలు, పేరు ప్రఖ్యాతులు, సమాజ గౌరవాలు, ఉద్యోగ ఉపాధులు ఆహ్వానిస్తున్నాయి. క్రీడా స్ఫూర్తి నిండిన మనసులు శాంతి మార్గాలను అనుసరిస్తారు. క్రీడలు విలసిల్లిన దేశాల్లో పేదరికం తగ్గుతూ శాంతియుత సహకార భావనలు చిగురిస్తాయి. క్రీడలతో మానవ హక్కుల పరిరక్షణ, ఆర్థిక ప్రగతి, సామాజిక ఉన్నతి, సమాజ ఐక్యత, వాతావరణ సానుకూల మార్పులు, సమగ్రాభివృద్ధి, మహిళా సాధికారత, సమ్మిళిత అభివృద్ధి తప్పనిసరిగా సుసాధ్యం అవుతాయని గమనించి ముందుకు సాగుదాం, క్రీడాకారులుగా లేదా క్రీడాభిమానులుగా అభివృద్ధి, శాంతి స్థాపనకు సహకరిద్దాం.



-డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# బాబు జగ్జీవన్ రామ్ సాధనకు కృషి చేయాలి- జిల్లా కలెక్టర్



కామారెడ్డి, ఏప్రిల్ 5: (నేటినిజం ప్రతినిధి): బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 5, 1908 లో బీహార్ రాష్ట్రం లోని భోకపూర్ జిల్లా చంద్వా గ్రామంలో శోభి రామ్ వానంతి పుణ్య దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన జీవితం రాజకీయంగా వృద్ధి చెందిందని, క్విట్ ఇండియా పోరాటం, గ్రీన్ రెవల్యూషన్ వంటి పోరాటాల్లో పాల్గొన్నారు తెలిపారు. 1952 .56 సమాచార మంత్రిత్వ శాఖ, 1956.62 లో రైల్వే మంత్రిత్వ శాఖ, 1962.63 లో రవాణా, కమ్యూనికేషన్ శాఖలు నిర్వహించారని తెలిపారు. 1967.70 కాలంలో గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా హరిత విప్లవానికి నాంది పలికారని తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంట్రియన్ గా, 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు రాజీవ్ యువ వికాసం క్రింద యువత, అర్హులైన వారు యూనిట్ల స్థాపనకు ఈ నెల 14 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత నాలుగు నేలల క్రితం ప్రభుత్వం వసతి గృహాల మేనూ 40 శాతం. పెంచిందని, తద్వారా మంచి భోజనం విద్యార్థుల కు అందజేయడం జరుగుతున్నద్ తెలిపారు. ప్రతి ఇన్స్టిట్యూట్ కు ఒక అధికారిని నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించి నివేదికలు సమర్పించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని, జిల్లాలో 60 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఎంపీ గా, ఉప ప్రధానిగా పనిచేశారని, రాజకీయంగా ఉన్నతిదయ్యాడని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో శాఖ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పలువురు పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీఓ వీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిమ్స్టెక్ శిఖరాగ్ర సదస్సు.. నేపాల్ ప్రధానితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:బిమ్స్టెక్ 6వ శిఖరాగ్ర సదస్సును థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌లో ఈ రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా నేపాల్ ప్రధాని శ్రీ కె.పి. శర్మ ఓలీతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.

భారత్, నేపాల్‌ల మధ్య ఉన్న విశిష్ట, సన్నిహిత సంబంధాలను నేతలిద్దరూ సమీక్షించారు. వారు భౌతిక, డిజిటల్ రంగాల్లో సంధానాన్ని, ఇరు దేశాల ప్రజల మధ్య పరస్పర అనుబంధాన్ని, ఇంధన రంగ సహకారాన్ని పెంచడంలో పురోగతిని గమనించి, సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉభయ దేశాల మధ్య, ప్రజల మధ్య అనేక విధాలైన భాగస్వామ్యాన్ని ఇప్పటికన్నా విస్తరించుకొనే దిశగా కృషిని కొనసాగిద్దామంటూ వారు తమ అంగీకారాన్ని వ్యక్తం చేశారు.

భారత్ అనుసరిస్తున్న 'పొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్యం' విధానంలో భాగంగా, నేపాల్ ప్రాథమ్య భాగస్వాముల్లో ఒకటిగా ఉంది. ఉభయ దేశాల మధ్య క్రమం తప్పక ఉన్నత స్థాయి సంభాషణలు నిర్వహిస్తూ వస్తున్న సంప్రదాయానికి కొనసాగింపే ఈ సమావేశం.

# వాట్సాప్ ద్వారా ధాన్యం కొనుగోళ్లు..



తిరుపతి, ఏప్రిల్ 5: భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వాట్సప్ ద్వారా రైతుల ధాన్యమును కొనుగోలు చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం టెక్నాలజీని తీసుకొచ్చిందని, రైతులకు నచ్చిన రైస్ మిల్లుకు ధాన్యమును అమ్ముకోవచ్చునని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

ఈరోజు తిరుపతి వెంకటగిరి మండలం యాతలూరు గ్రామంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ రైతు సేవ కేంద్రం వద్ద రబీ సీజన్ 2024- 25 సంవత్సరానికి సంబంధించిన ధాన్యం కొనుగోలు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆ సందర్భంగా రైతులతో నిర్వహించిన ముఖా ముఖి కార్యక్రమంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటుగా ప్రతి బస్తాను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే జిల్లాలో 7 వేల మంది రైతుల నుంచి 74 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేసి 154 కోట్లు రైతుల ఖాతాలకు జమ చేసామన్నారు.

రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు సంతోషంగా ఉండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశం అన్నారు. జిల్లాలో 134 రైతు సేవా కేంద్రాల ద్వారా రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతోందని తెలిపారు.

గత ప్రభుత్వం రైతులకు బకాయిలు చెల్లించకుండా పెండింగ్ పెట్టిన 1674 కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోనే రైతులకు డబ్బు చెల్లించడం జరుగుతుందని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అయితే 24 గంటల్లోనే 90 శాతం మంది రైతులకు జమవుతుందని తెలిపారు.

రైతు నుంచి ప్రతి బస్తాని కొనుగోలు చేయడం జరుగుతుందని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. 17 శాతం తేమ ఉన్ననూ ధాన్యంను కొనుగోలు చేయాలని మిల్లర్ల కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గోతాల కొరత వల్ల ఏ రైతు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో జిల్లా కు ఐదు లక్షల గోతాలను అందజేయడం జరిగిందన్నారు.

రైతుల ఆవేదనను అధికారులు అర్థం చేసుకోవాలన్నారు. అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సాధక బాధలు తెలుసుకొని రైతులకు ధైర్యం చెప్పాలన్నారు. పండించిన ధాన్యాన్ని ఎప్పుడు తీసుకొచ్చినా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులకు కావలసిన ఎరువులు విత్తనాలు సకాలంలో అందజేయడం జరుగుతుందన్నారు.

రైతులు రైతు సేవా కేంద్రం లో అమ్మగానే రైతులకు మీరు అమ్మినట్లుగా, మీకు డతబ్బులు పడిందని, మీరు సంతోషంగా ఉన్నారా అని మీ ఫోన్ కు మెసేజ్ లు వస్తున్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు వస్తున్నాయని, గతంలో రైతులు మిల్లర్ల వద్ద నాలుగైదు రోజులు పడిగాపులు కాచే వారమని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాలుగు గంటల లోపల మిల్లర్లకు అప్పజెప్పి రైతులు సంతోషంగా వస్తున్నారని రైతులు మంత్రికి వివరించారు.

ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,లరైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీధర్, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గ్రామ సర్పంచ్ పెంచాలమ్మ, డిసిఓ లక్ష్మి, డిఎం సివిల్ సప్లైస్ సుమతీ,మండల తహశీల్దార్, ఎంపిడిఓ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీల నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మయన్మార్ స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ చైర్మన్ సీనియర్ జనరల్ మింగ్ ఆంగ్ హ్లాయింగ్‌తో ప్రధానమంత్రి భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:బ్యాంకాక్‌లో ఈ రోజు బిమ్స్టెక్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మయన్మార్ ప్రధాని, స్టేట్ అడ్మినిస్ట్రేషన్ కౌన్సిల్ చైర్మన్ సీనియర్ జనరల్ మింగ్ ఆంగ్ హ్లాయింగ్‌తో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ సమావేశమయ్యారు.

మయన్మార్‌లో విధ్వంసకర భూకంపం తరువాతి స్థితినీ, మయన్మార్‌కు మానవతాపూర్వక సహాయంతోపాటు వైద్యసహాయం అందించడానికీ, ఉపశమన చర్యలు చేపట్టడానికీ "ఆపరేషన్ బ్రహ్మ"లో భాగంగా భారత్ ప్రస్తుతం తీసుకుంటున్న చర్యల గురించీ నేతలిద్దరూ చర్చించారు. భారత్ సహాయ కార్యకలాపాలకుగాను సీనియర్ జనరల్ కృతజ్ఞత వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో.... మొదటి ప్రతిస్పందన దేశంగా భారత్.. మయన్మార్‌కు వెన్నుదన్నుగా నిలుస్తుందనీ, అవసరమైతే మరింత సహాయక సామగ్రిని, వనరులను కూడా సమకూర్చడానికి సిద్ధంగా ఉందనీ ప్రధాని శ్రీ మోదీ తెలిపారు.

అన్ని వర్గాలవారు పాలుపంచుకునేందుకు అవకాశం లభించే, నమ్మదగ్గ ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను వీలైనంత త్వరలో పునరుద్ధరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రధాని శ్రీ మోదీ స్పష్టం చేశారు. పూర్తిగా మయన్మార్ ఆధీనంలో, మయన్మార్ నాయకత్వంలో శాంతియుత, స్థిర, ప్రజాస్వామిక వ్యవస్థ ఏర్పాటు దిశగా సాగే ప్రయత్నాలను ముందుకు తీసుకుపోయే చర్యలకూ, విశ్వాసాన్ని పెంచేందుకు చేపట్టే చర్యలకూ భారత్ మద్దతిస్తుందని కూడా ఆయన తెలిపారు. మయన్మార్‌లో జాతుల మధ్య జరుగుతున్న హింస.. ప్రాణనష్టాన్ని నానాటికీ పెంచుతోందని ప్రధాని సూచనప్రాయంగా ప్రస్తావిస్తూ ఈ పోరాటానికి సైన్యం వైపు నుంచి ఎలాంటి పరిష్కారం లేదని, సంబంధిత వర్గాలన్నింటితో చర్చించడం ద్వారానే చిరకాల శాంతిని సాధించవచ్చునన్నారు.

మయన్మార్-థాయిలాండ్ సరిహద్దు వెంబడి ఉన్న సైబర్-స్కాం సెంటర్ల నుంచి భారత జాతీయులను రక్షించడం, స్వదేశానికి పంపించడంలో మయన్మార్ అందిస్తున్న సహాయాన్ని ప్రధానమంత్రి ప్రశంసించారు.

మయన్మార్‌లో ప్రస్తుతం భారత్ సాయంతో సాగుతున్న మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా ఇద్దరు నేతలు చర్చించారు. మయన్మార్‌లో అందరి అభివృద్ధి కోసం సహాయాన్ని అందించడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని చెప్పారు.

# వాట్ ఫో సందర్శించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:థాయిలాండ్ ప్రధాని పైతోంగ్‌తార్న్ శినావాత్రా వెంట రాగా, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు వాట్ ఫ్రా చేతుఫోన్ విమోన్ మంగ్‌ఖాలారామ్ రాజ్‌వారామాహావిహాన్‌ను ('వాట్ ఫో'గా ఇది ప్రసిద్ధికెక్కింది) సందర్శించారు. విశ్రమించిన భంగిమలో దర్శనమిస్తున్న భగవాన్ బుద్ధుని ప్రతిమకు ప్రధానమంత్రి శ్రద్ధాంజలి ఘటించారు. బౌద్ధ భిక్షువులకు ప్రధాని 'సంఘదానా'న్నిచ్చారు. అశోకుని సింహస్తంభం ప్రతిరూపాన్ని బుద్ధుని మందిరానికి ప్రధానమంత్రి బహు మతిగా ఇచ్చారు. భారత్, థాయిలాండ్‌ల మధ్య గల బలమైన, చైతన్యభరిత నాగరికత సంబంధాలను ప్రధాని ఈ సందర్భంగా స్మరించుకొన్నారు.

# భారతీయ రైల్వేల్లో నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ రూ. 18,658 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ వంటి 3 రాష్ట్రాల్లోని 15 జిల్లాలను కవర్ చేసే ఈ నాలుగు ప్రాజెక్టులు భారతీయ రైల్వేల ప్రస్తుత నెట్‌వర్క్‌ను దాదాపు 1247 కిలోమీటర్ల మేర విస్తరించనున్నాయి.

పెరగనున్న లైన్ సామర్థ్యం రవాణా సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది.

అలాగే భారతీయ రైల్వేలకు సమర్థమైన, విశ్వసనీయమైన సేవలను అందించే శక్తిని ఇస్తుంది. ఈ మల్టీ-ట్రాకింగ్ ప్రతిపాదనలు రైల్వే కార్యకలాపాలను సులభతరం చేయడంతో పాటు, రద్దీని తగ్గిస్తూ, భారతీయ రైల్వేల్లో అత్యంత రద్దీగా ఉండే విభాగాల్లో అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాలను అభివృద్ధిని చేయనున్నాయి. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నూతన భారత్ దార్శనికతకు అనుగుణంగా చేపట్టనున్న ఈ ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధికి ఊతమివ్వడం ద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉపాధి/స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తూ వారిని ''ఆత్మనిర్భర్''గా మార్చనున్నాయి.

# పాస్టర్ మృతి- మాజీ ఎంపి హర్షకుమార్‌పై కేసు నమోదు

అమరావతి, ఏప్రిల్ 5: మాజీ ఎంపీ హర్ష కుమార్ కు బిగ్ షాక్ తగిలింది. మాజీ ఎంపీ హర్ష కుమార్‌పై కేసు నమోదు ఐంది. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి కేసులో తప్పుడు ఆరోపణలు చేశారనే నేరంపై బీఎన్ఎస్ సెక్షన్లు 196, 197 ప్రకారం మాజీ ఎంపీ హర్ష కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయింది . తాజాగా ఈ అంశంపై స్పందించిన హర్షకుమార్.. తనకు ఎలాంటి సమాచారం దీనిపై లేదన్నారు.

ఇది ఇలా ఉండగా ఏపీలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి విషయంలో క్రైస్తవ సంఘాలు తీవ్ర అభ్యంతరం తెలుపుతున్న తరుణంలో పోలీసులు మరో కీలక ఆధారాన్ని బయటపెట్టారు. మద్యం సేవించిన ప్రవీణ్..తన మరణానికి ముందు పలుమార్లు బైకు మీద నుంచి కింద పడిపోయిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# ఇన్‌కంట్యాక్స్ అధికారిణి ఆత్మహత్య

హైదరాబాద్, ఏప్రిల్ 5: హైదరాబాద్‌లోని గాంధీ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌కం ట్యాక్స్ అధికారిణి జయలక్ష్మి శనివారం బలవన్మరణానికి పాల్పడింది.

మధ్యాహ్నం సీజీవో టవర్స్ పైనుంచి దూకేసింది. దీంతో తీవ్ర గాయాలతో పడివున్న ఆమెను స్థానికులు గుర్తించి హుటాహుటిన దగ్గర్లోని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. విషయం తెలిసిన వెంటనే స్పాట్‌కు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. అనారోగ్య కారణాల వల్లనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# మరో 38 మార్కెట్ యార్డ్‌లకు చైర్మన్‌ల నియామకం

అమరావతి, ఏప్రిల్ 5: రాష్ట్రంలో నామినేటెడ్ పదవుల భర్తీ కొనసాగుతున్నది. తాజాగా 38 మార్కెట్ యార్డ్ లకు ఛైర్మన్లను కూటమి ప్రభుత్వం నియమించింది. వాటిలో 31 టిడిపి, 6 జనసేన, 1 బిజెపి నేతలకు అవకాశం ఇచ్చారు. మిగిలిన మార్కెట్ కమిటీలకు త్వరలోనే ఛైర్మన్లను ప్రకటించనున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను ప్రభుత్వం ప్రకటించింది. వాటిల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బిజెపికి కేటాయించారు.

# ఆర్టీజన్‌లను తక్షణమే విధుల్లోకి తీసుకోండి.. వనమా డిమాండ్

**-బీఆర్ఎస్ నేతలు వనమా రాఘవ, కిలారు డిమాండ్**

**-11వ రోజుకు చేరిన రిలే నిరశన**




ఖమ్మం, ఏప్రిల్, 5: కేటీపీఎస లోని ఆరోవ దశ నిర్మాణ కార్మికులను ఆర్టీజన్‌లుగా తక్షణం తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ, కిలారు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆర్టీజన్‌లుగా తీసుకోవాలని డిమాండ్‌లో కార్మికులు చేపట్టిన రిలే నిరశన పదకొండవ రోజుకు చేరుకుంది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు శిబిరాన్ని సందర్శించి సంఘీభావం ప్రకటించారు. గతంలో కేటీపీఎస్ కార్మికుల సంక్షేమ కోసం ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలు చేశామని వనమా రాఘవ తెలిపారు. 2012-2013లో నాలుగు రోజులు, 6వ దశ ముందు ఆమరణ నిరాహార దీక్ష చేశామని గుర్తు చేశారు. తమ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఈ సమస్య తీసుకెళ్లనున్నట్లు చెప్పారు.

# కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



మహబూబాబాద్, ఏప్రిల్ 5 (నేటినిజం ప్రతినిధి): పెద్దవంగర మండల కేంద్రంలోని రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలలో భాగంగా కల్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 08 మంది లబ్ధిదారులకు రూ. 8,00, 928 రూ విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మరో 20 మంది లబ్ధిదారులకు రూ. 5,98, 500 రూ, విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను పాలకుర్తి శాసనసభ్యులు యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వామి, ఎఈఓ రాజు , మండల పార్టీ అధ్యక్షులు ముద్ధసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి,నాయకులు ముత్యాల పూర్ణచందర్, బీసు హరికృష్ణ,దుంపల ఉప్పలయ్య, ఎల్బీ తండా రమేష్, స్థానిక నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, కృతజ్ఞతలు తెలిపారు.

# కసాయి కొడుకు ఘాతుకం.. భార్యపై కోపం తల్లి హతం

హైదరాబాద్, ఏప్రిల్ 5: కనీ.. పెంచిన తల్లిని ఓ కసాయి కొడుకు కొట్టి చంపిన ఘటన యాదాద్రి-భువనగిరి జిల్లా బీబీనగర్ మండలంలోని కొత్త తండాలో చోటు చేసుకుంది. కొత్త తండాలో భానోతు శ్రీను తన భార్యపై కోపంతో తల్లిని కొట్టి చంపాడు. కొత్తతండాకు చెందిన శ్రీను తన భార్యతో కలిసి చేవెళ్లలో నివాసం ఉంటున్నాడు.

ఈక్రమంలో ఆమెతో గొడవపడిన శ్రీను స్వగ్రామానికి వచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న అతని తల్లి బానోతు భోజు(56) కుమారుడిని మందలించింది. దీంతో సహనం కోల్పోయిన శ్రీను తల్లిని కర్రతో తలపై బలంగా కొట్టగా అక్కడికక్కడే మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


మంజీరా రచయితల సంఘం

సాహిత్య సభ





ప్రఖ్యాత కవి, రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు

డా॥ నందిని సిధారెడ్డి కథా సంపుటి

'బందారం కథలు'

ఆవిష్కరణ సభ

| | |
|---|---|
| ఆహ్వానం | : ఎన్. భగవాన్ రెడ్డి గారు (రచయిత) |
| సభాధ్యక్షత | : కె. రంగాచారి గారు (మరసం అధ్యక్షులు) |
| ముఖ్య అతిథి, పుస్తకావిష్కర్త | : కె. శ్రీనివాస్ గారు (ప్రముఖ పత్రికా సంపాదకులు) |
| ఆత్మీయ అతిథి | : దేశపతి శ్రీనివాస్ గారు (MLC, ప్రముఖ గాయకులు) |
| పుస్తక సమీక్ష | : డా॥ వి. శంకర్ గారు (కవి, రచయిత) |
| ఆత్మీయ సందేశాలు | : 1. డా॥ తైదల అంజయ్య గారు (కవి, రచయిత) |
| | 2. డా॥ పొన్నాల బాలయ్య గారు (కవి, రచయిత) |
| సమన్వయం | : డా॥ సిద్దెంకి యాదగిరి (మరసం ప్రధాన కార్యదర్శి) |
| వందన సమర్పణ | : అలాజ్ పూర్ శ్రీనివాస్ (మరసం ఉపాధ్యక్షుడు) |

తేది : 08-04-2025, మంగళవారం సా॥ గం॥ 4.30 ని॥లకు
స్థలం : ప్రెస్‌క్లబ్, సిద్దిపేట

అందరూ రండి..!

# రామనవమి నాడు తమిళనాడు వెళుతున్న ప్రధాని

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్రమోదీ ఏప్రిల్ 6న తమిళనాడులో పర్యటిస్తారు. రామనవమి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల సమయంలో భారత్‌లో తొలి వర్టికల్ లిఫ్ట్ సీ బ్రిడ్జి అయిన పంబన్ రైలు వంతెనను ప్రారంభిస్తారు. అనంతరం రైలు, నౌక ప్రయాణిస్తున్న విధానాన్నీ, వంతెన పని చేస్తున్న విధానాన్నీ గమనిస్తారు.

ఆ తర్వాత మధ్యాహ్నం 12:45 ప్రాంతంలో రామేశ్వరంలోని రామనాథస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహిస్తారు. తమిళనాడులో రోడ్డు, రైలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, ఇప్పటికే పనులు పూర్తయిన వాటిని జాతికి అంకితం చేస్తారు. వీటి విలువ సుమారుగా రూ.8,300 కోట్లు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

నూతనంగా నిర్మించిన పంబన్ రైలు వంతెనను ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా రామేశ్వరం–తాంబరం (చెన్నై) రైలు సర్వీసును కూడా ప్రారంభిస్తారు. ఈ రైలు వంతెనకు సాంస్కృతిక ప్రాధాన్యముంది. రామాయణం ప్రకారం, రామసేతు నిర్మాణం రామేశ్వరానికి సమీపంలోని ధనుష్కోడి వద్దే మొదలుపెట్టారు.

రామేశ్వరాన్ని ప్రధాన భూభాగంతో కలిపే ఈ వంతెన భారతీయ ఇంజనీరింగ్ సామర్థ్యాన్ని అంతర్జాతీయ స్థాయిలో చాటి చెబుతుంది. రూ. 550 కోట్ల పైగా వ్యయంతో దీన్ని నిర్మించారు. ఈ వంతెన సుమారుగా 99 స్పాన్లు, 72.5 మీటర్ల పొడవున్న వర్టికల్ లిఫ్టుతో 2.08 కి.మీ. పొడవు ఉంటుంది. ఈ లిఫ్టు 17 మీటర్ల ఎత్తు వరకు పెంచవచ్చు. తద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా రైలు, నౌకా కార్యకలాపాలు సజావుగా జరుగుతాయి. పూర్తిగా స్టెయిన్‌లెస్ స్టీలు, హై గ్రేడ్ ప్రొటెక్టివ్ పెయింట్, వెల్డింగ్ చేసిన జాయింట్లతో ఈ వంతెన నిర్మించారు. ఇది తక్కువ నిర్వహణ వ్యయంతో ఎక్కువ కాలం మన్నుతుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డబుల్ రైలు ట్రాకులు ఏర్పాటు చేసేలా దీన్ని నిర్మించారు. కఠినమైన సముద్ర వాతావరణ పరిస్థితులను తట్టుకుంటూ రైలు వంతెన తుప్పు పట్టకుండా పాలీసిలోక్సేన్ పూత వేశారు.

తమిళనాడులో నిర్మిస్తున్న రైలు, రోడ్డు ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. పనులు పూర్తయిన వాటిని జాతికి అంకితమిస్తారు. వీటి విలువ రూ.8,300 కోట్లకు పైగా ఉంటుంది. ఎన్‌హెచ్-40లో వలజాపేట–రాణీపేట సెక్షన్‌లో 28 కి.మీ మేర నాలుగు వరుసల్లో విస్తరించనున్న రహదారికి శంకుస్థాపన చేస్తారు. ఎన్‌హెచ్-332లో విలుప్పురం–పుదుచ్చేరి సెక్షన్లో 29 కి.మీ.ల నాలుగు లేన్ల రహదారిని, ఎన్‌హెచ్ -32లో 57 కి.మీ.ల పూండియన్ కుప్పం–సత్తనాతపురం విభాగాన్ని, ఎన్‌హెచ్ - 36లో 48 కి.మీ చోళపురం–తంజావూర్ రహదారుల్ని జాతికి అంకితం చేస్తారు. ఈ జాతీయ రహదారులు ఆధ్యాత్మిక కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలను కలుపుతాయి. నగరాల మధ్య దూరాన్ని తగ్గిస్తాయి. వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, పోర్టులకు వేగంగా చేరుకునేలా చేస్తాయి. అలాగే వ్యవసాయ ఉత్పత్తులను దగ్గరలోని మార్కెట్లకు సులభంగా రవాణా చేయడంలో రైతులకు దోహదపడతాయి. స్థానికంగా నిర్వహించే తోళ్లు, చిన్న స్థాయి పరిశ్రమల ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరుస్తాయి.

# నాగాంజలి ఆత్మహత్య .. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలన్న పవన్ కళ్యాణ్

అమరావతి, ఏప్రిల్ 5: ఫార్మాసిస్ట్ నాగాంజలి ఆత్మహత్య ఘటనపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమన్నారు. బాధిత విద్యార్థిని కుటుంబానికి కూటమి ప్రభుత్వ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆత్మహత్యకు కారకుడిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు. రాజమండ్రిలో ఫార్మసీ విద్యార్థిని నాగాంజలి ఆత్మహత్య దురదృష్టకరమని.. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నట్లు తెలిపారు. కిమ్స్ ఆసుపత్రిలో ఇంటర్న్‌గా ఉన్న నాగాంజలి తన సూసైడ్ నోట్‌లో కారకుడిగా పేర్కొన్న ఆసుపత్రి ఏజీఎం డా.దువ్వాడ దీపక్‌ను ఇప్పటికే అరెస్టు చేసినట్లు పోలీసులు తెలియచేశారన్నారు. కచ్చితంగా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

విద్యార్థినులు, యువతుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటువంటి ఘటనలు చోటు చేసుకున్నప్పుడు పోలీసు శాఖ కూడా మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టడంతో పాటు బాధిత వర్గం ఆవేదనను, భావోద్వేగాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తోటి విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడితే విద్యార్థులు ఆందోళనకు లోనవుతారని తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకర్ మెడికల్ కాలేజీలో చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటన సమయంలో మెడికోలు ఆందోళనలు చేయడాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విద్యార్థులకు, యువతులకు భరోసా, ధైర్యం కల్పించాల్సిన బాధ్యత పోలీసులు తీసుకోవాలని సూచించారు. రాజమండ్రి ఘటన నేపథ్యంలో అనుసరించాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి హోంశాఖ మంత్రి అనిత, డీజీపీకి తెలియజేయనున్నట్లు పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

స్వగ్రామానికి మృతదేహం..

కిమ్స్ ఆస్పత్రిలో ఏజీఎం దీపక్ వేధింపులతో అధిక మోతాదులో మత్తుమందు తీసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఫార్మసిస్ట్ నాగాంజలి చికిత్స పొందుతూ మృతిచెందింది. 12 రోజుల పాటు వెంటిలేటర్‌పై మృత్యువుతో పోరాడిన ఆమె.. చివరకు ఓడిపోయింది. దీంతో నాగాంజలి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పోస్టుమార్టం పూర్తి అయిన అనంతరం ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా జీలుగుమిల్లీ మండలం రౌతుగూడెం స్వగృహానికి నాగాంజలి పార్థివదేహం చేరుకుంది. అంబులెన్స్‌లో మృతదేహాన్ని స్వగృహానికి చేర్చారు అధికారులు. అంజలి నివాస వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జీలుగుమిల్లీ పోలీసులు భద్రత ఏర్పాట్లు చేశారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన తన బిడ్డ ఎలాగైనా ప్రాణాలతో తిరిగి వస్తుందను అనుకున్న తల్లిదండ్రులకు ఆమె మృతదేహం రావడంతో కన్నీరుమున్నీరుగా రోదిస్తున్నారు.

# పిఠాపురంలో రెండో రోజూ పల్లె పండుగ- హాజరైన నాగబాబు

## -పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు
## -నియోజకవర్గ సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ

అమరావతి, ఏప్రిల్ 5: పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిష్కారంపై ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చెప్పారు. రాష్ట్రంలో ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తక్షణం స్పందించే నాయకుడుగా ఉన్న ఆయన అలాంటిది తన సొంత నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్య రానివ్వరని భరోసా ఇచ్చారు.



అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు


పిఠాపురం నియోజకవర్గంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన నూతన రోడ్లను ఆయన నేడు ప్రారంభించారు. డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ కొత్త రోడ్లను నిర్మించారు. కుమారపురం హౌసింగ్ లే అవుట్-1లో రూ. 15.70 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును , విరవ గ్రామం నుంచి గోకివాడ బ్రిడ్జి వరకు ఎంజీఎన్ఆర్ఇజీఎస్ నిధులతో రూ. 75లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన తారు రోడ్డును నాగబాబు మండలి ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ తో కలిసి ప్రారంభించారు.

సమస్యలు పరిష్కరించడం మా బాధ్యత

ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ "సమస్యలు చెప్పడం ప్రజల హక్కు.. ప్రజా ప్రతినిధులుగా వాటిని పరిష్కరించడం మా బాధ్యత. పిఠాపురం నియోజకవర్గానికి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయన దృష్టికి వచ్చిన ఎవరెవరో సమస్యలు పరిష్కరిస్తారు. మీ ప్రాంత సమస్యలు కూడా ఆయన దృష్టికి వచ్చాయి. మీరు చెప్పిన సమస్యలన్నింటికీ త్వరలోనే పరిష్కారం చూపుతాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన పార్టీ సమన్వయకర్త మర్రెడ్డి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, పిఠాపురం మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ సీబర్డ్ కింద నిర్మించిన రూ.2,000 కోట్ల ఆధునిక కార్యాచరణ, మరమ్మత్తు & లాజిస్టిక్ సౌకర్యాలను ప్రారంభించిన ఆర్ఎం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఏప్రిల్ 05, 2025న కర్ణాటకలోని కార్వార్‌లో ఇండియన్ ఓషన్ షిప్ (ప్రాంతంలోని అందరికీ భద్రత & వృద్ధి)గా ఇండియన్ నేవీ ఆఫ్‌షోర్ పెట్రోల్ వెసెల్, ఐఎన్ఎస్ సునయనను జెండా ఊపి ప్రారంభించారు. ప్రాజెక్ట్ సీబర్డ్ కింద రూ.2,000 కోట్లకు పైగా విలువైన ఆధునిక కార్యాచరణ, మరమ్మత్తు మరియు లాజిస్టిక్ సౌకర్యాలను కూడా రక్షా మంత్రి ప్రారంభించారు. ఆయనతో పాటు చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి, రక్షణ కార్యదర్శి శ్రీ రాజేష్ కుమార్ సింగ్ మరియు ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.




తొమ్మిది స్నేహపూర్వక దేశాల (కొమొరోస్, కెన్యా, మడగాస్కర్, మాల్దీవులు, మారిషస్, మొజాంబిక్, సీషెల్స్, శ్రీలంక ఉ టాంజానియా) నుండి 44 మంది నావికాదళ సిబ్బందితో ఈ నౌక జెండా ఊపడం, ప్రాంతీయ సముద్ర భద్రత మరియు అంతర్జాతీయ సహకారానికి భారతదేశం యొక్క నిబద్ధతను బలోపేతం చేయడంలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుంది.

హిందూ మహాసముద్ర ప్రాంతం భాగస్వామ్య దేశాల ప్రతినిధులను ఉద్దేశించి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగిస్తూ, మిూ హాంఉ ంఖీ ప్రారంభం సముద్ర రంగంలో శాంతి, శ్రేయస్సు మరియు సామూహిక భద్రతకు భారతదేశం యొక్క నిబద్ధతకు ప్రతిబింబంగా అభివర్ణించారు. ఎూఖీలో భారతదేశం యొక్క పెరుగుతున్న ఉనికిని ఆయన హైలైట్ చేస్తూ, "ఇది మన భద్రత మరియు జాతీయ ప్రయోజనాలకు సంబంధించినది మాత్రమే కాదు, ఈ ప్రాంతంలోని మన స్నేహపూర్వక దేశాల మధ్య హక్కులు మరియు విధుల సమానత్వాన్ని కూడా సూచిస్తుంది. ఎూఖీలో, అధిక ఆర్థిక వ్యవస్థ మరియు సైనిక శక్తి ఆధారంగా ఏ దేశం మరొక దేశాన్ని అణచివేయదని మా నావికాదళం నిర్ధారిస్తుంది. దేశాల ప్రయోజనాలను వారి సార్వభౌమత్వాన్ని రాజీ పడకుండా రక్షించాలని మేము నిర్ధారిస్తాము" అని ఆయన అన్నారు.

ఈ ప్రాంతంలో నౌకలను హైజాక్ చేయడం మరియు పైరేట్స్ చర్యలు వంటి సంఘటనల సమయంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉద్భవించినందుకు భారత నావికాదళం కూడా ప్రశంసించింది. భారతీయ నౌకలకే కాకుండా విదేశీ నౌకల భద్రతను కూడా నేవీ నిర్ధారిస్తుందని, స్వేచ్ఛా నావిగేషన్, నియమ ఆధారిత క్రమం, పైరసీని నిరోధించడం మరియు ఎూఖీలో శాంతి మరియు స్థిరత్వాన్ని కాపాడటం దాని అతిపెద్ద లక్ష్యాలలో ఒకటిగా ఆయన పేర్కొన్నారు. "ఇతర భాగస్వాములతో కలిసి, భారత నావికాదళం ఈ ప్రాంతంలో శాంతి మరియు శ్రేయస్సును నిర్ధారిస్తోంది. అత్యాధునిక నౌకలు, ఆయుధాలు ఉ పరికరాలు మరియు బాగా శిక్షణ పొందిన ఉ ప్రేరేపిత నావికులతో, సోదరభావం మరియు ఉమ్మడి ఆసక్తికి చిహ్నంగా ఎూఖీ ను అభివృద్ధి చేసే దిశగా ఇతర స్నేహపూర్వక దేశాలతో ముందుకు సాగాలని మేము నిర్ణయించుకున్నాము" అని ఆయన జోడించారు.

# కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన నాల్గవ అభ్యర్థి ఓపెన్ హౌస్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిర్వహించిన నాల్గవ ఆన్‌లైన్ 'అభ్యర్థి ఓపెన్ హౌస్'లో భాగంగా, ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం కింద చేరిన ఇంటర్న్‌లు ఏప్రిల్ 3, 2025న వారి కొనసాగుతున్న ఇంటర్న్‌షిప్‌లో మొదటి కొన్ని నెలల్లో వారి లెక్కలేనన్ని అనుభవాలను పంచుకున్నారు. ఈ అభ్యర్థి ఓపెన్ హౌస్‌లు పథకంపై ఆసక్తి ఉన్న ఆశావహులకు, రిజిస్ట్రేషన్ మరియు దరఖాస్తు ప్రక్రియను నావిగేట్ చేసే అభ్యర్థులకు, ప్రస్తుత ఇంటర్న్‌లకు మరియు పరిశ్రమకు కీలకమైన టచ్‌పాయింట్‌గా పనిచేస్తాయి.

ఓపెన్ హౌస్ యొక్క మునుపటి ఎడిషన్‌లో (మార్చి 27, 2024), మహీంద్రా గ్రూప్ నుండి ఇంటర్న్‌లు తమ అనుభవాలను పంచుకోగా, మహీంద్రా వ్యవసాయ విభాగంలో నైపుణ్య అభివృద్ధి ఉ విద్య అధిపతి శ్రీ డాన్ లూయిస్, ఇంటర్న్‌షిప్ వృత్తిపరమైన వృద్ధికి బలమైన పునాదిని ఎలా అందించగలదో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ ఓపెన్ హౌస్‌లో, ఎూఔఉఅ ఇండియా లో నైపుణ్యాభివృద్ధి చీఫ్ అనిల్ బహుగుణ, ఎూఔఉఅలో ఇంటర్న్‌షిప్‌లు యువతకు ప్రధాన నైపుణ్యాలు, సాఫ్ట్ స్కిల్స్ నేర్చుకోవడానికి మరియు మొత్తం వ్యక్తిత్వ వికాసానికి ఎలా దోహదపడుతున్నాయో వివరించారు.

జోర్హాట్‌కు చెందిన ONGC ఇంటర్న్‌లు అయిన విల్కిలింటన్ డియోరి మరియు అదితి కశ్యప్ - ఇప్పటివరకు వారి ఇంటర్న్‌షిప్ ప్రయాణం గురించి బహుళ అంశాలను కవర్ చేస్తూ మాట్లాడారు. విల్కిలింటన్ కోసం, ఇంటర్న్‌షిప్ ఇప్పటికే అతన్ని మరింత క్రమశిక్షణ గల వ్యక్తిగా మార్చింది. అతను ప్రతిరోజూ (వారపు రోజులు) తన ఇంటర్న్‌షిప్ స్థానానికి వెళ్లాలని భావిస్తున్నందున, రోజువారీ షెడ్యూల్‌ను అనుసరించడం మరియు వివిధ కార్యకలాపాలకు తగిన సమయాన్ని కేటాయించడం గురించి డియోరి మరింత అవగాహన కలిగి ఉంటాడు. అదితి హైడ్రోకార్బన్ అన్వేషణ ప్రాజెక్ట్‌లో డేటా ప్రాసెసింగ్‌లో పాల్గొంటుంది. ఈ ఇంటర్న్‌షిప్‌కు ముందు, ఆమె సిద్ధాంతపరంగా హైడ్రోకార్బన్‌ల గురించి మాత్రమే చదివింది. ఇప్పుడు ఆమె ఇంటర్న్‌షిప్‌లో భాగంగా, ఆమె 'జియోడెస్క్' అనే ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి హైడ్రోకార్బన్‌ల డేటా ప్రాసెసింగ్‌లో పాల్గొంటుంది.

పుదుచ్చేరిలోని కారైకల్‌కు చెందిన ఇంటర్న్ అయిన జయ ఐశ్వర్య, తాను ఇంటర్న్‌షిప్ స్థానానికి 30 కి.మీ. ప్రయాణించానని పేర్కొన్నారు.

ఇది విన్న ONGC ఇండియాలోని స్కిల్ డెవలప్‌మెంట్ చీఫ్ అనిల్ బహుగుణ తన ఇంటర్న్‌షిప్ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి సైట్ సమీపంలో వసతి కల్పించడానికి సిద్ధంగా ఉన్నారు. జయ ఇంగ్లీష్ మరియు తమిళంలో స్పష్టంగా మాట్లాడారు, తన ఇంటర్న్‌షిప్‌ను కొనసాగించాలని మరియు తన కెరీర్‌లో పురోగతి సాధించాలని ఆరాటపడ్డారు.

ఢిల్లీకి చెందిన మరో ఇంటర్న్ అయిన అవి రాణా, ONGC సీనియర్ మేనేజర్లు మానవ వనరులు మరియు ఫైనాన్స్ వంటి విభిన్న అంశాలపై అనేక తరగతి గది శిక్షణలు నిర్వహించారని పంచుకున్నారు. ఈ సెషన్లలో సాంకేతిక పరిజ్ఞానం మరియు సాఫ్ట్ స్కిల్స్ శిక్షణలు - ఊఖీ యొక్క విధులు, ఆర్థిక నివేదికలను అర్థం చేసుకోవడం మరియు వివరించడం, సంబంధిత డిజిటల్ సాధనాల పరిజ్ఞానం, ప్రెజెంటేషన్ నైపుణ్యాలు మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉన్నాయి. ఆమె ఇంటర్న్‌షిప్ శిక్షణలో పాల్గొన్న వ్యక్తిత్వ వికాస శిక్షణల కారణంగా ఆమె ఇప్పుడు మరింత నమ్మకంగా ఉన్న వ్యక్తి అని అవి భావిస్తోంది. ఆమె ఎూఔఉఅ పర్యవేక్షకులు కూడా ఈ శిక్షణలు ఆమె స్టేజ్ ఫియర్‌ను తగ్గించడంలో గణనీయంగా సహాయ పడిందని అంగీకరించారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇంటర్న్‌లు ఆదిత్య మరియు వెంకట్ మాట్లాడుతూ, తమ సూపర్‌వైజర్లతో సంభాషించడానికి మరియు ఇబ్బందులు ఎదురైనప్పుడు సహాయం కోరడానికి తమ ఇంటర్న్‌షిప్ వాతావరణంలో చాలా సుఖంగా ఉన్నామని చెప్పారు. ఇంటర్న్‌లకు నెలకు -5,000 వరకు ఆహార రీయింబర్స్ మెంట్ లభిస్తుందని ఆదిత్య కూడా పంచుకున్నారు. అదనంగా, వారికి పూర్తి సమయం ఉద్యోగుల మాదిరి గానే వసతి సౌకర్యాలు మరియు బస్సులో ప్రయాణం అందించబడతాయి.

భారతదేశంలోని అగ్రశ్రేణి కంపెనీలలో నైపుణ్యాభివృద్ధి మరియు చక్కటి వృత్తిపరమైన అనుభవాన్ని పొందడానికి భారతదేశం అంతటా యువతకు ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం యొక్క ప్రభావాన్ని సూచించే అనుభవాలను అందరు ఇంటర్న్‌లు పంచుకున్నారు.

# 2024-25 నుంచి 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్-2 (వీవీపీ-2)కు ఆమోదం తెలిపిన మంత్రివర్గం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:వైబ్రెంట్ విలేజెస్ ప్రోగ్రామ్-2 (వివిపి-2) ను కేంద్ర పథకంగా (100% కేంద్ర నిధులు) ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన ఈరోజు సమావేశమైన కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది, తద్వారా వికసిత భారత్ - 2047 లక్ష్యానికి అనుగుణంగా సురక్షితమైన, భద్రమైన, పటిష్ఠమైన సరిహద్దులను సాధించే దిశగా ప్రభుత్వం తన నిబద్ధతను మరింతగా చాటుకుంది. ఇప్పటికే వీవీపీ-1 పరిధిలోకి ఉన్న ఉత్తర సరిహద్దు కాకుండా అంతర్జాతీయ భూ సరిహద్దుల (ఐఎల్ బీ)కు ఆనుకుని ఉన్న బ్లాకుల్లో ఉన్న గ్రామాల సమగ్రాభివృద్ధికి ఈ కార్యక్రమం దోహదపడుతుంది.

మొత్తం రూ.6,839 కోట్ల వ్యయంతో 2028-29 ఆర్థిక సంవత్సరం వరకు అరుణాచల్ ప్రదేశ్, అసోం, బీహార్, గుజరాత్, జమ్ముకశ్మీర్ (యుటీ), లడఖ్ (యుటీ), మణిపూర్, మేఘాలయ, మిజోరాం, నాగాలాండ్, పంజాబ్, రాజస్థాన్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లోని ఎంపిక చేసిన వ్యూహాత్మక గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు.

సుసంపన్నమైన, సురక్షితమైన సరిహద్దులను నిర్ధారించడానికి, మెరుగైన జీవన పరిస్థితులు, తగిన ఉపాధి అవకాశాలను కల్పించడం, సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ కార్యకలాపాలను నియంత్రించడం, అక్కడి జనాభాను దేశ ప్రధాన జన జీవన స్రవంతిలో చేర్చడం, అలాగే వారిని సరిహద్దు రక్షణ దళాల కళ్ళు, చెవులుగా మారుస్తూ అంతర్గత భద్రతను మరింత మెరుగుపరచడం ఈ కార్యక్రమ లక్ష్యాలలో ప్రధానమైనవి.

ఈ కార్యక్రమం గ్రామంలో లేదా గ్రామ సమూహాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిధులను అందించడంతో పాటు, సహకార సంఘాలు, స్వయం సహాయ సంఘాలు వంటి సంస్థల ద్వారా విలువ ఆధారిత అభివృద్ధి వ్యవస్థను ప్రోత్సహిస్తుంది. అలాగే, సరిహద్దు ప్రాంతాలకు ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు, స్మార్ట్ తరగతులు వంటి విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధికి, సరిహద్దు ప్రాంతాల్లోవైవిధ్యమైన, స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించే పనులు /ప్రాజెక్టులకు నిధులను అందిస్తుంది.

సహకార దృక్పథంతో రూపొందించిన గ్రామ కార్యాచరణ ప్రణాళికల ఆధారంగా సరిహద్దు ప్రదేశాలకు ముఖ్యంగా ఆయా రాష్ట్రాలు గ్రామాల పరిస్థితులకు అనుగుణంగా నిర్దిష్ట చర్యలను చేపడతారు.

గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంవోఆర్డీ) ఇప్పటికే ఆమోదించిన ప్రధాన్ మంత్రి గ్రామీణ సడక్ యోజన-4 (పీఎంజీఎస్వై-4) కింద ఈ గ్రామాలకు అన్ని రకాల వాతావరణ పరిస్థితులకు అనువైన రహదారుల నిర్మాణాన్ని చేపట్టనున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి మార్గదర్శకాల్లో తగిన మార్పులు, చేర్పులను కేబినెట్ కార్యదర్శి నేతృత్వంలోని ఉన్నతాధికార కమిటీ పరిశీలిస్తుంది.

ఎంపిక చేసిన మండలాల్లోని అన్ని గ్రామాలను - ఏ కాలంలోనైనా ప్రయాణించగలిగే రహదారి అనుసంధానం, టెలికమ్యూనికేషన్ సౌకర్యం, టెలివిజన్ సదుపాయం, విద్యుదీకరణ - అనే నాలుగు ప్రధాన రంగాలలో పూర్తి కవరేజీ సాధించేలా చేయాలని కూడా ఈ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఉన్న ప్రభుత్వ పథకం నిబంధనల సమన్వయం ద్వారా వీటిని అమలు చేస్తారు.

ఈ కార్యక్రమం గ్రామాలలో చైతన్యభరిత జీవనానికి దోహదపడుతుంది. జాతరలు, పండుగలు, అవగాహన శిబిరాలు, జాతీయ పండుగలను నిర్వహించడం, కేంద్ర, రాష్ట్ర/కేంద్ర పాలిత ప్రాంతాల మంత్రులు, ఉన్నత స్థాయి అధికారులు ఈ గ్రామాలకు పర్యటనలు, ప్రజలతో కలసి రాత్రి బస చేయడం వంటి కార్యక్రమాలు చేపడతారు. ఇవన్నీ స్థానిక సంస్కృతి, వారసత్వాన్ని ప్రోత్సహించడంతో పాటు, పర్యాటక అవకాశాలను పెంపొందిస్తుంది.

ఈ ప్రాజెక్టును సమర్థవంతంగా అమలు చేసేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతో పాటు పీఎం గతి శక్తి వంటి సమాచార డేటాబేస్ లను వినియోగించనున్నారు.

వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్-2 (వివిపి-2), ఇప్పటికే అమలులో ఉన్న వివిపి-1 తో కలసి సరిహద్దు గ్రామాలను స్వయం సమృద్ధిగా చైతన్యవంతంగా మార్చేందుకు చేపట్టిన మార్గదర్శక కార్యక్రమం.

# దళితుల కోసం పోరాడిన మహనీయుడు జగ్జీవన్ రామ్.. బొజ్జు పటేల్



ఆదిలాబాద్, ఏప్రిల్ 5 దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం పోరాడిన మహానేత మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. శనివారం ఉట్నూర్‌లో స్వతంత్ర సమరయోధులు, మహనీయులు, బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించగా, ఈ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పాల్గొన్న నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన 1908లో ఒక సామాన్య రైతు అయిన సోబిరామ్ వసంతి దేవిలకు విహారలోని షహాబాదు భోజపురి జిల్లాలోని చంద్వా అనే గ్రామంలో జన్మించారన్నారు. అతి చిన్న వయసులోనే బాబు జగ్జీవన్ రావు మంత్రి అయ్యారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలు ఎంతో గొప్పవని, చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ లింగంపల్లి చంద్రయ్య, ఆదిలాబాద్ ఆర్టిఏ సభ్యులు దూట రాజేశ్వర్, నాయకులు బిరుదుల లాజర్, కొత్తపెల్లి మహేందర్, ముడుగు స్వామిల్, ఆశన్న, వివిధ దళిత సంఘాల నాయకులు, దళితులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ వెబినార్ నిర్వహించి గ్రామీణ మహిళలను సాధికారపరచడానికి కీలక కార్యక్రమం







న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ (MoRD) శుక్రవారం నాడు ఆకర్షణీయమైన వెబ్‌నార్‌ను నిర్వహించింది, ఇందులో స్ఫూర్తిదాయకమైన లఖ్పతి దీదీలు మరియు రాష్ట్ర గ్రామీణ జీవనోపాధి మిషన్ల ప్రతినిధులను ఒకచోట చేర్చింది. ఈ సెషన్ బడ్జెట్ అనంతర సంప్రదింపుల శ్రేణిలో భాగం, సహకారం మరియు వ్యూహాత్మక చర్యలపై దృష్టి సారించి బడ్జెట్ 2025-26 ప్రకటనలను అమలు చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.

MoRD కార్యదర్శి శ్రీ శైలేష్ కుమార్ సింగ్, గ్రామీణ శ్రేయస్సు మరియు స్థితిస్థాపకత కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో రాష్ట్ర భాగస్వామ్యాల ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. MoRD అదనపు కార్యదర్శి శ్రీ టి. కె. అనిల్ కుమార్, పరస్పర చర్య కోసం వివరణాత్మక రూపురేఖలను అందించారు, నిర్మాణాత్మక చర్చలకు వేదికను ఏర్పాటు చేశారు. పాల్గొనేవారు ఆర్థిక స్వాతంత్ర్యం మరియు విజయాన్ని సాధించడానికి మరింత స్వయం సహాయక బృంద (MoRD) మహిళలకు అధికారం ఇవ్వడానికి విలువైన అంతర్దృష్టులు మరియు వ్యూహాలను పంచుకున్నారు. ఈ సంప్రదింపులు గ్రామీణ శ్రేయస్సు యొక్క నాలుగు కీలకమైన స్తంభాల చుట్టూ తిరుగుతాయి: మౌలిక సదుపాయాలు, ఆర్థికం, మార్కెటింగ్ మరియు నైపుణ్య అభివృద్ధి.

గ్రామీణ మహిళలను సాధికారపరచాలనే తన నిబద్ధతలో భాగంగా, MoRD ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ప్లానింగ్ డిజిటల్ టూల్ ను కూడా ప్రారంభించింది, ఇది సమర్థవంతమైన వ్యాపార ప్రణాళికలను రూపొందించడంలో ఆశావహులైన లఖ్పతి దీదీలకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడింది. LoKOS ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ సాధన +SHG సభ్యుల కోసం డేటా ఎంట్రీని సులభతరం చేస్తుంది, వ్యవస్థాపక పురోగతిని ట్రాక్ చేస్తుంది మరియు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది, ఇది వ్యవస్థాపకతను పెంపొందించడానికి కీలకమైన వనరుగా మారుతుంది.

అదనంగా, లఖ్పతి దీదీలుగా మారడానికి సంబంధించిన సందేహాలతో మహిళలకు సహాయం చేయడానికి టోల్-ఫ్రీ నంబర్-0120-5202521ను ప్రవేశపెట్టారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు (జాతీయ సెలవు దినాలు మినహా) అందుబాటులో ఉన్న ఈ హెల్ప్‌లైన్ సకాలంలో మరియు ప్రభావవంతమైన మద్దతును అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

MoRD జాయింట్ సెక్రటరీ శ్రీమతి స్మృతి శరణ్, MoRD జాయింట్ సెక్రటరీ శ్రీమతి స్వాతి శర్మతో పాటు ఇతర సీనియర్ అధికారులు మరియు నేపథ్య బృంద సభ్యులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

# గణాంకాల వ్యవస్థను బలోపేతం చేయడానికి న్యూఢిల్లీలోని విజ్ఞానభవన్లో రాష్ట్రాల మంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ), గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సంయుక్తంగా రేపు (2025, ఏప్రిల్ 5) గణాంకాల వ్యవస్థను బలోపేతం చేయడంపై రాష్ట్రాల మంత్రుల సమావేశాన్ని నిర్వహిస్తోంది. న్యూఢిల్లీలోని విజ్ఞాన భవన్లో ఈ కార్యక్రమం జరుగుతుంది.

జాతీయ, రాష్ట్ర స్థాయిలో సంబంధిత గణాంకాలను కచ్చితత్వంతో, సకాలంలో అందించాల్సిన ప్రాధాన్యతను తెలియజెప్పడమే ఈ సమావేశం ముఖ్యోద్దేశం. వివిధ సామాజిక-ఆర్థిక సూచీల కోసం రాష్ట్రాల స్థాయి అంచనాల అవసరంపై ప్రముఖంగా చర్చిస్తారు. జాతీయ, రాష్ట్ర స్థాయి గణాంకాల వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన కీలకాంశాల్లో కేంద్ర, రాష్ట్రాల మధ్య సహకారం గురించి చర్చిస్తారు. అలాగే రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల ప్రత్యేక అవసరాలను గుర్తించి గణాంకాలు, అంచనాల నిర్ధారణ వ్యవస్థలను మెరుగుపరచడమే ఈ సమావేశ లక్ష్యం.

కీలకమైన అంశాల్లో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు మధ్య సహకారాన్ని బలోపేతం చేయడానికి అధికారికమైన, నిర్దుష్టమైన వ్యవస్థను ఏర్పాటు చేసే వేదికగా ఈ సమావేశం పనిచేస్తుంది. వీటితో పాటు సపోర్ట్ ఫర్ స్టాటిస్టికల్ స్ట్రెంగ్తనింగ్ (ఎస్ఎస్ఎస్) పథకాన్ని అమలు చేసేందుకు జిల్లా స్థాయిలో జాతీయ నమూనా సర్వేతో పాటు రాష్ట్రస్థాయిలో జీడీపీ, ఐఐపీ, సీపీఐల కూర్పులో రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యం గురించి చర్చిస్తారు. అలాగే, అధికారిక గణాంకాలు, అభివృద్ధిలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు సాంకేతిక సహకారం, అధికారిక గణాంకాలు, ప్రత్యామ్నాయ డేటాసెట్లు, ఎస్డీజీల కోసం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణా వ్యవస్థలను మెరుగుపరచడం, ఎంపీలాడ్స్ పథకం అమలు తదితర అంశాల్లో చేపట్టిన వినూత్న కార్యక్రమాల గురించి చర్చిస్తారు.

కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా) రావ్ ఇందర్జిత్ సింగ్, రాష్ట్రాలు/కేంద్రప్రాలిత ప్రాంతాల ముఖ్యమంత్రి/ఉపముఖ్యమంత్రి/ప్రణాళికా మంత్రులు, ఉన్నతాధికారులు, కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్



నిజామాబాద్, ఏప్రిల్ 5: అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన జయంతి సందర్భంగా శనివారం రుద్రూరు, కోటగిరి మండలాల్లో ఆయనకు నివాళులర్పించారు.

రుద్రూరు మండల కేంద్రంలో జగ్జీవన్ రాము విగ్రహానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో నాయకులు, సంజీవ్ రెడ్డి, అరుణ కుమార్, కార్తీక్, నరేష్, నిస్సర్, అంబం, విలేజ్ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సంతోష్, ఆర్ పోచయ్య, ఆర్ సాయిలు, కండక్టర్ గంగలి రాములు, ఆసం రాము, పున్న పురుగయ్య, రామసాని చిన్ను (రైతు), ఆర్ ఎల్లయ్య, షేక్ అల్లావుద్దీన్, అఫ్సర్, రామసాని సాయిరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోటగిరి మండలంలోని నిర్వహించిన కార్యక్రమంలో కోటగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతు, వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, కోటగిరి విండో చైర్మన్ కూచి సిద్దు, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, తెల్ల రవికుమార్, బర్ల మధు, ఎమ్మార్పీఎస్ నాయకులు కన్నం దావులయ్య, బీ సాయిలు, కన్నం సాయిలు, దినేష్, శ్రీకాంత్, పోశెట్టి, లాలయ్య, గంగారం, అబ్బయ్య తదితరులు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# సన్న బియ్యం పంపిణీలో కలెక్టర్, ఎమ్మెల్యే సహపంక్తి భోజనం



మహబూబ్నగర్, ఏప్రిల్ 5: ప్రతి పేదవాడి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందని కలెక్టర్ సంతోష్ , ఎమ్మెల్యే రాజారెడ్డి అన్నారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం కీమ్యా తండా గ్రామంలో రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసిన సన్న బియ్యంతో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన భోజన కార్యక్రమంలో వారు పాల్గొని గ్రామస్థులతో కలిసి భోజనం చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యం అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమని పేర్కొన్నారు. పేద ప్రజలు ఆకలితో బాధపడకుండా పోషకాహా రాన్ని పొందాలన్నదే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వివరించారు.

సన్న బియ్యం అమలులో ఎలాంటి ఇబ్బందులు లేని విధంగా, పంపిణీ వ్యవస్థలో ఎలాంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు . ఈ కార్యక్రమంలో రాములు, వెంకటస్వామి, తిరుపతయ్య, రామచందర్, శీను, వెంకటేష్ గౌడ్, తిరుపతి, ఉన్నారు.

# దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ, ఎన్డీయే సుపరిపాలన ప్రభ వెలుగుతోంది

**-బీజేపీ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి**

**-వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయాలు సాధించింది.**

హైదరాబాద్ ఏప్రిల్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశవ్యాప్తంగా నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో బీజేపీ, ఎన్డీయే సుపరిపాలన ప్రభ వెలుగుతోందని బీజేపీ తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయాలు సాధించింది. మోదీ గారి నాయకత్వంపై ప్రజల్లో ఆకర్షణ పెరుగుతుండటంతో, ఆయనపై ప్రజాదరణను తగ్గించేందుకు కొన్ని ప్రతిపక్ష పార్టీలు 'ఉత్తర?దక్షిణ' అనే తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కర్ణాటకలో ఎప్పుడెన్నికలు వచ్చినా బీజేపీ గెలుస్తోంది. తమిళనాడులో రాజకీయ సమీకరణాలు మారబోతున్నాయి డీఎంకేను ఓడించాలనే లక్ష్యంతో తమిళ ప్రజలు ఏకమవుతున్నారన్నారు. డీఎంకే పార్టీ కాంగ్రెస్ పార్టీతో కలిసి బీజేపీపై గందరగోళ రాజకీయాలు సృష్టించేందుకు కుట్రలు చేస్తోంది. ఇది వారి కుటిల ప్రయత్నం, కానీ వృథాప్రయాసగానే మిగిలిపోతుంది. దేశంలో నరేంద్ర మోదీ సుపరిపాలన అందిస్తున్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చాక అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రామేశ్వరంలో రైల్వే బ్రిడ్జ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వస్తున్నారు. ఆ కార్యక్రమానికి అనేక ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు, నాయకులు కలిసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు.. మోదీ పాలనలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక ? ఇలా అన్ని రాష్ట్రాల్లో సమగ్ర అభివృద్ధి జరుగుతోంది. దేశం ఆత్మనిర్భర్ భారత్, వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తోంది. పేద ముస్లింలకు ఉపయోగపడే వక్ఫ్ సవరణ చట్టంపై కేవలం ఓటుబ్యాంకు రాజకీయాల కోసం డీఎంకే, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. .వక్ఫ్ సవరణ చట్టం ద్వారా లక్షలాది వక్ఫ్ భూములు అక్రమార్కుల చేతిలోనుండి బయటపడే అవకాశం ఉంది. ఈ చట్టాన్ని అందరూ సమర్థించాల్సిన అవసరం ఉందని తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బీజేపీ మరింత బలపడడం ఖాయం. రానున్న రోజుల్లో ఈ రాష్ట్రాల్లో కూడా ఎన్డీయే ప్రభ వెలగనుందన్నారు.

# జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో ఊహించని షాక్

**-తెలుగు దేశం పార్టీ కార్యకర్తల నుంచి నిరసన సెగ**

పిఠాపురం ఏప్రిల్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )జనసేన ఎమ్మెల్సీ నాగబాబుకు పిఠాపురంలో ఊహించని షాక్ తగిలింది. ఇటీవల ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు.. పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం పిఠాపురం నియోజకవర్గంలో పర్యటించారు. అయితే, ఆయనకు తెలుగు దేశం పార్టీ కార్యకర్తల నుంచి నిరసన సెగ తగిలింది. నియోజకవర్గంలోని కుమారపురంలో అభివృద్ధి కార్యక్రమానికి వెళ్లిన నాగబాబును టీడీపీ కార్యకర్తలు చుట్టుముట్టి.. జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో టీడీపీ, జనసేన కార్యకర్తల మధ్య స్వల్ప తోపులాట చోటుచేసుకుంది. కాగా, ఇటీవల జరిగిన జనసేన పార్టీ 14వ ఆవిర్భావ సభలో నాగబాబు మాట్లాడుతూ.. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలువడానికి కారణం మేమే అని ఎవరైన అనుకుంటే.. అది వారి కర్మ అంటూ ఇన్ డైరెక్ట్ గా నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ వర్మకు కౌంటర్ ఇచ్చారు. దీంతో అప్పటి నుంచి టీడీపీ కార్యకర్తలు నాగబాబుపై ఆగ్రహంగా ఉన్నారు.

# పురాణపండ ముందడుగుతోనే అభయగణపతిని ప్రతిష్ఠించగలిగాం..

హైదరాబాద్, ఏప్రిల్ 5:దశాబ్దాలుగా ఎందరో .. కవులు, కళాకారులు, గాయకులు.. ఆధ్యాత్మికవేత్తలు, నాట్యకారిణులు.. విద్యావేత్తలు, నాటక ప్రయోక్తలు ఐఏఎస్ లు, ఐపీఎస్ లు. మంత్రులు .. ఏక మొత్తంగా మేధో సమాజం సంచరించి కళల కార్యకలాపాలతో పునీతమైన నేల హైదరాబాద్ లోని త్యాగరాయ గానసభ ప్రాంగణంలో ఈ శుక్రవారం ఉదయం వేదవేత్తలు మంత్రాలు పరమాద్భుతంగా పఠిస్తుండగా ఎదురుగా మహా గణపతి హోమం జరుగుతుండగా ప్రముఖ రచయిత పురాణపండ శ్రీనివాస్ చే అతి అరుదైన కృష్ణ శిలా శోభితమైన అభయ గణపతి కి ప్రాణ ప్రతిష్టాది అపూర్వ శ్రీ కార్యాలు జరగడంతో ఆ ప్రాంతం పరమ పవిత్రతను సంతరించుకుందని త్యాగరాయ గానసభ పాలకవర్గం సంతోషాన్ని వెలిబుచ్చడం విశేషం.

కృష్ణ శిలతో ప్రకాశిస్తున్న అభయగణపతికి పురాణపండ శ్రీనివాస్ పరిమళ భరిత పుష్పాలతో అభిషేకార్చనలు చేయగా.. త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా జనార్ధనమూర్తి స్వయంగా హోమాది క్రతువుల్లో పాల్గొని ఆద్యంతం సుమారు నాలుగు గంటలసేపు ఈ అపూర్వాన్ని నడిపించారు. శృంగేరి శంకరమఠంకి చెందిన స్మార్త భట్టారకులు నిమ్మకంటి శ్రీనివాస శర్మ సుమారు మూడు గంటలపాటు ఈ అద్భుతమైన కార్యక్రమాన్ని వేదవిహితంగా నడిపించి భక్తుల్ని ఆకట్టుకోవడం గమనార్హం.

హాస్యబ్రహ్మ శంకర నారాయణ తదితర ప్రముఖులు పాల్గొన్న ఈ మంగళకార్యంలో పురాణపండ శ్రీనివాస్ పూనుకున్న అఖండ మహాసంకల్పాన్ని ప్రశంసించడం ఆసక్తికరం. ఒక పుస్తకాన్ని ముద్రించడం, అమ్మడం ఎంతో కష్టకాలమవుతున్న ఈ కాలంలో అలవోకగా వేలమందిని ఎంతో ఆకట్టుకునే శైలితో చక్కని మంత్రమయ గ్రంథాలు రచనలుగా, సంకలనాలుగా నాణ్యతా ప్రమాణాల ముద్రణతో అందిస్తూ నిస్వార్ధ యజ్ఞమయ సేవతో తరిస్తున్న పురాణపండ శ్రీనివాస్ వెన్ను తట్టడం వల్లనే ఈ అభయగణపతిని శృంగేరి శారదాంబ అనుగ్రహంతో అందించగలిగినట్లు త్యాగరాయ గానసభ అధ్యక్షులు జనార్ధనమూర్తి వివరంగా పేర్కొన్నారు. తెలంగాణలో వేల ఆలయాల్లో పురాణపండ శ్రీనివాస్ ఆర్ష భారతీయ గ్రంథాలు అర్చక ప్రముఖుల చేతుల్లో నిత్యం కొలువుదీరడం వెనుక ఎంతో దైవ శక్తీ ఉందనేది మన కన్నుల ముందు కనిపిస్తున్న సత్యంగా ఈ విశేష కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రశంసలు వర్షించారు.

# బావిలో పడిన ట్రాక్టర్.. ఏడుగురు మహిళా కూలీలు మృతి

ముంబై, ఏప్రిల్ 5: వ్యవసాయ మహిళా కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బావిలో పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు మహిళలు మరణించారు. ముగ్గురు గాయాలతో బయటపడ్డారు. అధికారులు రెస్క్యూ ఆపరేషన్ చేపట్టారు. బావిలో పడిన ట్రాక్టర్తోపాటు ట్రాలీని క్రేన్ సహాయంతో బయటకు తీశారు. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 7.30 గంటల సమయంలో అసే గ్రామంలోని వ్యవసాయ క్షేత్రానికి మహిళా కూలీలను తీసుకెళున్న ట్రాక్టర్-ట్రాలీ అదుపుతప్పింది. అక్కడున్న వ్యవసాయ బావిలో అది పడింది.

కాగా, ఈ విషయం తెలుసుకున్న పోలీసులు, అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మోటారు పైపులతో నీటిని తోడారు. క్రేన్స్ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. బావిలో పడిన ట్రాక్టర్తోపాటు ట్రాలీని బయటకు తీశారు. ఏడుగురు మహిళా కూలీల మృతదేహాలను వెలికితీశారు. ముగ్గురు మహిళలను రక్షించారు. మరమణించిన ఏడుగురు మహిళలు హింగోలి జిల్లాలోని గుంజ్ గ్రామానికి చెందినవారిగా గుర్తించారు.

# విమానయాన రంగం లక్ష్యాల పరిరక్షణ (ప్రొటెక్షన్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్ట్ ఆబ్జెక్ట్స్) బిల్లు- 2025 కు పార్లమెంట్ ఆమోదం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:విమానయాన రంగం ప్రయోజనాలను రక్షించే ప్రొటెక్షన్ ఆఫ్ ఎయిర్ క్రాఫ్ట్ ఆబ్జెక్ట్స్ బిల్లు - 2025 ను లోక్ సభ ఆమోదించింది. పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు ఈ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును రాజ్యసభ ఇంతకుముందే ఆమోదించింది. ఉభయ సభల ఆమోదంతో ఇది పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు నేతృత్వంలో అమలైన రెండో ప్రధాన విమానయాన సంస్కరణగా నిలిచింది. ఈ బిల్లు భారతదేశ విమాన లీజింగ్, ఫైనాన్సింగ్ వ్యవస్థను అంతర్జాతీయ ప్రామాణికాలకు అనుగుణంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, త్వరితంగా అభివృద్ధి చెందుతున్న భారతీయ విమానయాన మార్కెట్పై పెట్టుబడిదారుల నమ్మకాన్ని బలపరిచే కీలక అడుగును ఇది సూచిస్తుంది.

అంతర్జాతీయ లీజింగ్ ఒప్పందాలను సరళతరం చేయడానికి, ప్రామాణీకరించడానికి ఉద్దేశించిన 2001 కేప్ టౌన్ ఒప్పందం ఆధారంగా ఈ బిల్లు ను రూపొందించారు. భారతదేశం 2008 లో ఈ ఒప్పందాన్ని అధికారికంగా ఆమోదించింది, కానీ చట్టం అమలులో లోపాల వల్ల లీజు ఖర్చులు ఇతర దేశాల కంటే 8 నుండి 10 శాతం ఎక్కువయ్యాయి. ఈ బిల్లుతో, ఆ లోపాలను అధిగమించి, విమాన ఫైనాన్సియర్లకు చట్టపరమైన భద్రత కల్పించడంతో పాటు, భారతీయ విమానయాన సంస్థల లీజింగ్ ఖర్చులను తగ్గించాలని భారత్ భావిస్తోంది.

ఈ చట్టాన్ని తీసుకురావలసి వచ్చిన అవసరాన్ని శ్రీ రామ్మోహన్ నాయుడు వివరిస్తూ, ''పౌర విమానయాన రంగంలో ఇది ముఖ్యమైన అడుగు. దానిని సాధ్యమయ్యేలా చేయడానికి, ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శనం ఉంది. నేడు మనం చూస్తున్న ఈ విప్లవాత్మక వృద్ధి ఆయన నేతృత్వంతోనే సాధ్యమైంది" అని అన్నారు.

ఈ అభివృద్ధిని ఆయన కచ్చితమైన గణాంకాలతో వివరించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి 2014 వరకు దాదాపు 65 ఏళ్ల పాటు భారత్ లో ఏటా 10 కోట్ల 38 లక్షల మంది ప్రయాణించారు. తరువాతి పదేళ్లలో ఆ సంఖ్య రెట్టింపై 2024 నాటికి 22 కోట్ల 81 లక్షలకు చేరుకుంది" ఆని తెలిపారు. "అదేవిధంగా, భారతదేశంలో విమానాశ్రయాల సంఖ్య 2014 లో 74 నుంచి 2024 నాటికి 159 కు పెరిగింది. త్వరలో మరో రెండు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి" అని ఆయన చెప్పారు.

2014లో 340గా ఉన్న విమానాల సంఖ్య 2024 నాటికి 840కి పెరిగిందని మంత్రి తెలిపారు. "దేశంలో పౌర విమానయాన రంగం వృద్ధి చెందడమే కాదు- విశేషమైన పురోగతి సాధిస్తోందని ఈ గణాంకాలు చూపిస్తున్నాయి. ఇటువంటి వేగవంతమైన విస్తరణను ఇంత తక్కువ సమయంలో సాధించిన దేశం మరొకటి లేదు'' అని ఆయన తెలిపారు.

ఈ బిల్లు లీజింగ్ ప్రక్రియలను మరింత సరళతరం చేయడంతో పాటు, భారతదేశాన్ని విమానయాన పెట్టుబడులకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మార్చేందుకు సహాయపడుతుంది. కేప్ టౌన్ ఒప్పందం కింద భారతదేశ అనుసరణ రేటింగ్ను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుంది. ఈ మార్పులు ఎయిర్లైన్స్ కోసం వ్యయాలను తగ్గించడమే కాకుండా, కొత్త సంస్థలు రంగ ప్రవేశం చేయడానికి అనుకూలమైన పరిస్థితులను రూపొందించడానికి ఎంతో అవసరమైనవి.

విమాన నిర్వహణ వ్యయంలో 45 శాతం వరకు ఉన్న ఏవియేషన్ టర్బైన్ ఇంధన (ఏటీఎఫ్) వ్యయ భారం వంటి పౌర విమానయాన రంగానికి సంబంధించిన విస్తృత సమస్యలను బిల్లుపై జరిగిన చర్చలో ప్రస్తావించారు. వివిధ రాష్ట్రాల్లో ఏటీఎఫ్ పన్ను రేట్లలో ఉన్న అసమానతపై మంత్రి ఆందోళన వ్యక్తం చేస్తూ, పన్ను రేట్లు తగ్గించిన రాష్ట్రాల విధానాలను అనుసరించేందుకు మరిన్ని రాష్ట్రాలు ముందుకు రావాలని కోరారు. "ఈ పన్నులను తగ్గించడం వల్ల ప్రాంతీయ కనెక్టివిటీ పెరుగుతుంది. ప్రయాణికులకు ఖర్చులు కూడా తగ్గుతాయి. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సుస్థిరత, సామర్థ్య పెంపు కోసం ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించుకుంది" అని మంత్రి పేర్కొన్నారు

2025 నాటికి 2.5 కోట్ల లీటర్ల సుస్థిర విమాన ఇంధనాన్ని (ఎస్ఏఎఫ్) ఉత్పత్తి చేయడం, 100 విమానాశ్రయాలను పునరుత్పాదక ఇంధన వినియోగంగా మార్చే ప్రణాళికలతో, హరిత విమానయానం దిశగా భారత్ వేగంగా ముందుకెళ్తోంది. శిక్షణ పొందిన పైలట్ల కోసం కూడా ఈ రంగంలో డిమాండ్ పెరుగుతోంది. రాబోయే 10 నుంచి 15 సంవత్సరాలలో 30,000 నుండి 34,000 వరకు పైలట్ల అవసరం ఉంటుందని అంచనా. ఈ డిమాండ్ ను తీర్చడానికి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్ టీఓ) సంఖ్యను పెంచడంతో పాటు ఏటా మరిన్ని కమర్షియల్ పైలట్ లైసెన్సులను జారీ చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

శ్రీ రామ్మోహన్ నాయుడు భారత ప్రభుత్వ దీర్ఘకాలిక దృష్టికోణాన్ని స్పష్టంగా తెలియజేస్తూ "భారత పౌర విమానయాన రంగం కేవలం విమానాలను నడపడం మాత్రమే కాదు. ఇది ప్రజలను అనుసంధానిస్తుంది. ఆర్థిక వ్యవస్థలను పెంచుతుంది. కొత్త అవకాశాలను సృష్టిస్తుంది. భారత్ను అంతర్జాతీయ విమానయాన రంగంలో నాయకత్వ స్థానంలో నిలబెట్టడానికి మేము పూర్తిగా కట్టుబడి ఉన్నాం" అని ఆయన అన్నారు.

# 30 కోట్ల మంది మైనార్టీల పట్ల తమది కపట ప్రేమేనని నిరూపించుకున్న ఎన్నికల గాంధీలు

**-బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



హైదరాబాద్ ఏప్రిల్ 5 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తనను తానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# జోరుగా ఎండీఎంఏ అమ్మకాలు.. నలుగురు అరెస్ట్

**-జిల్లాలోకి ఎండీఎంఏ మత్తు పదార్థం**

**- గంజాయి కన్నా అత్యధునిక డ్రగ్స్**

**-ఒక్కసారి పీల్చితే ఆరు గంటల వరకు మత్తు**

**- బెంగళూరు నుంచి తెచ్చి విజయవాడ, గుంటూరులో విక్రయాలు**

**- మంగళగిరి పోలీసులకు చిక్కిన ముఠా**

**- నలుగురు అరెస్ట్, పరార్లో మరో ఇద్దరు**

**-8.71 గ్రాముల ఎండీఎంఏ, 1.2 కిలోల గంజాయి స్వాదీనం**

**-విలేకరుల సమావేశంలో వెల్లడించిన గుంటూరు లా అండ్ అర్డర్ ఏఎస్పీ రవికుమార్**

గుంటూరు, ఏప్రిల్ 5: జిల్లాలో సరికొత్తగా మరో మత్తు పదార్థం చాపకింద నీరులా చొరబడుతోంది. ఇప్పటి వరకు జిల్లాలో చాలా చోట్ల గంజాయి, అప్పుడప్పుడు కొకైన్, హెరాయిన్, వైద్యంలో వాడే మత్తు కలిగించే డ్రగ్స్ను మాత్రమే వాడకం ఉండేది. పోలీసులు చేస్తున్న దాడుల్లో సైతం అవే దొరికేవి. ముంబై, బెంగళూరు, చెన్నైలకు మాత్రమే పరిమితం అయిన ఎండీఎంఏ(మిథైలెనెడియోక్సి మెథాంఫేటమిన్) డ్రగ్స్ గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది. విజయవాడను కేంద్రంగా చేసుకుని యువత బెంగళూరు నుంచి ఈ ఆధునిక డ్రగ్స్ను తెప్పించి తాము మత్తుగా పీల్చడమే కాకుండ కాసుల కోసం మరికొందరిని ఈ మహమ్మరికి బానిసలను చేస్తున్నారు.

### నాలుగు రకాల ప్రాసెసింగ్ తర్వాత ఎండీఎంఏ బయటకు

మిథైలెనె డియోక్సి మెథాంఫేటమిన్(ఎండీఎంఏ) అత్యాధునిక మత్తు పదార్ధంగా నార్కొటిక్ అధికారులు పేర్కొంటున్నారు. ఆఫ్రిక దేశాల్లో ఇది ఎక్కువగా దొరుకుతుంది. అక్కడ నాలుగు రకాల ప్రాసెసింగ్ పద్ధతుల ద్వారా దీనిని తయారు చేస్తారు. తెల్లగా ఉండే ఈ మత్తు పదార్ధం చిన్న చిన్న ప్యాకెట్లగా మార్చి ఈజీగా రవాణా చేస్తుంటారు. ఈ పొడిని చేతి మీద వేసుకుని ముక్కు ద్వారా దీనిని లోపలికి తీసుకుంటారు. తల మొద్దుబారడం, గాలిలో తేలినట్లు ఉండటం, శరీరం స్వాదీనంలో ఉండక పోవడం, గమ్మత్తైన అనుభవంఅంటూ పీల్చినవారు భావిస్తుంటారు. ఒక్కసారి పీల్చితే మెదడు, శరీరంపై మూడు నుంచి ఆరు గంటల వరకు మత్తు ఉంటుంది. దీనిని సేవిస్తే శరీరం సత్తువ కోల్పోయి, నరాలు బలహీనంగా మారి పోతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### కుక్కపిల్ల బంధం..డ్రగ్స్ బానిసగా మార్చింది

గుంటూరు జిల్లాలోకి ఈ ఆఫ్రిక మహమ్మరి ఓ కుక్కపిల్ల విక్రయంతో గుంటూరు జిల్లాలోకి ప్రవేశించింది. అవును ఇది నిజమే. గుంటూరు జిల్లా లా అండ్ అర్డర్ ఏఎస్పీ రవికుమార్ శనివారం మంగళగిరిలోని రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలను తెలిపారు. మంగళగిరి మండలం కుంచనపల్లికి చెందిన గొర్ల గిరిష్రెడ్డి ఇన్స్టా పేజీ ద్వారా కుక్కపిల్లలను అమ్మే వ్యాపారం చేస్తుంటాడు. అతనికి బెంగళూరుకు చెందిన శ్యామ్ అలియాస్ షామీర్ పరిచయం అవుతాడు. కుక్కపిల్లను కొనేందుకు మంగళగిరి వచ్చిన శ్యామ్కు గిరిష్రెడ్డి స్నేహితులు విజయవాడకు చెందిన నందం నిఖిల్, బొట్ల వెంకట కాశివర్ధన్, పెండ్యాల సాయికుమార్లు పరిచయం అవుతారు. గంజాయి, ఇతర చెడు అలవాట్లు ఉన్న ఈ నలుగురుకు బెంగళూరు నుంచి ఎండీఎంఏ డ్రగ్స్ను తీసుకువచ్చి గ్రాముకు రూ.5 వేల చొప్పున విక్రయించేవాడు.

వారు కొంత సేవించి, మరికొంత గ్రాముకు రూ.10 వేల చొప్పున విక్రయించేవారు. అలాగే వీరికి సొహైల్ అనే వ్యక్తి కిలో రూ.8 వేల చొప్పున గంజాయిని విక్రయించేవాడు. గంజాయిని కూడా కొంత తీసుకుని మరికొంత చిన్న చిన్న ప్యాకెట్లగా మార్చి కిలోను రూ.15 వేల చొప్పున విక్రయించేవారు. ఇలా గంజాయి, ఎండీఎంఏ డ్రగ్స్ను మార్చి మార్చి స్నేహితులు తీసుకునేవారు. ఈనేపథ్యంలో గత నెల రంజాన్ రోజు 10 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ను శ్యామ్ తెచ్చి నిఖిల్కు విక్రయించాడు. అందులో కొంత సేవించిన నిఖిల్ మిగిలిన దానిని మూడు ప్యాకెట్లగా తయారు చేశాడు. సొహైల్ చేసి కాశివర్ధన్, ఈనెల 4వ తేదిన ఎండీఎంఏ, గంజాయిని పంచుకునేందుకు నిఖిల్, కాశివర్ధన్, సాయికుమార్, గిరిష్రెడ్డిలు యర్రబాలెంలోని ఓ డాభా వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్, సిబ్బంది మెరుపుదాడి చేసి నలుగురిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.90 వేల విలువ చేసే 8.71 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్, రూ.30 వేల విలువ చేసే 1.2 కిలోల గంజాయిని స్వాదీనం చేసుకున్నట్లు ఏఎస్పీ రవికుమార్ తెలిపారు. కేటీఎం బైక్ను కూడా సీజ్ చేశామన్నారు. ముద్దాయిలను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. సొహైల్, శ్యామ్లు పరారీలో ఉన్నారని, త్వరలోనే వారినీ అరెస్ట్ చేస్తామన్నారు. ఇన్స్టాలో కుక్కపిల్లల వ్యాపారంలో రాణిస్తున్న యువకుడితో పాటు అతని స్నేహితులను చెడు స్నేహం వల్ల డ్రగ్స్ రవాణా చేసేవారిగా, సేవించేవారిగా మార్చిందని, పోలీసు అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నేహాలను మంచికే ఉపయోగించుకోవాలని, చట్టవ్యతిరేఖ కార్యక్రమాలకు ఉపయోగిస్తే జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

### పోలీసులకు ఎస్పీ అభినందన

జిల్లాలో ప్రప్రథమంగా గుర్తించిన ఎండీఎంఏ డ్రగ్స్ను సీజ్ చేయడమే కాకుండ నలుగురు నిందితులను అరెస్ట్ చేసిన మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్, హెడ్ కానిస్టేబుల్స్ శ్యామ్కుమార్, శేఖర్, చలమరావు, కానిస్టేబుల్ సాగర్బాబులను గుంటూరు ఎస్పీ సతీష్కుమార్ అభినందించారు. ఉత్తమ పనితీరు చూపిన వారికి రివార్డ్ను ప్రకటించారు.

